***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 08 డిసెంబర్, 2019.**

## ఆర్టీసి ఛార్జీలు, ఉల్లి ధరలకు వ్యతిరేకంగా
## ఈనెల 11న నిరసన కార్యక్రమాలకు వామపక్షాలు పిలుపు

ఆర్టీసి ఛార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలని, ఉల్లి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న రాష్ట్రవ్యాపితంగా నిరసన కార్యక్రమాలకు వామపక్షాలు పిలుపునిస్తున్నాయి.

ప్రజలు ఆర్థిక మాంద్యం ప్రభావంతో, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ కూలీలకు ఉపాధి దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. అసలే అంతంత మాత్రంగా వున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ఒక్కసారిగా పెరిగిన ఉల్లి ధర తీవ్ర ప్రభావాన్ని చూపించింది. రైతు బజార్లలో కిలో రూ.25లకు అమ్ముతున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రజల కష్టాలను ఏమాత్రం తీర్చలేకపోయింది. గంటల తరబడి క్యూలైన్లతో ప్రజలు విసిగిపోతున్నారు.

మరోవైపు ఆర్టీసి ఛార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పెంచిన ఆర్టీసీ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, ఉల్లి ధరలను నియంత్రించి అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టేలా ఈ నెల 11న రాష్ట్రవ్యాపితంగా వామపక్షాలు చేపట్టే నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(జాస్తి కిషోర్‌బాబు)**
సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ